నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 12 జనవరి 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
# నెల్లూరు



# నాలుగు నెలలుగా..... ఇబ్బందులు పెడతారా.



## ప్యాకేజీ చెల్లింపులు

## అలసత్వం పై మత్స్యకారులు ఆగ్రహం.

## ఏపీ జెన్కో పంప్ హౌస్ వద్ద ఆందోళన.... సమాధానం

## చెప్పలేకపోయిన ఇంజనీర్లు.

**ముత్తుకూరు, జనవరి 11( మేజర్ న్యూస్)** నేలటూరు పాలెం మత్స్యకారులు ఏపీ జెన్కో థర్మల్ కేంద్రం పై తిరుగుబాటు చేశారు. మా కడుపులు మడుస్తారా అంటూ తీవ్ర అసహనం చూపారు. శాంతి యువత మార్గంలో చేసిన ఆందోళన ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది . గ్రామస్తులంతా ఏకమై తమ హక్కుల సాధనకు ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం పంపు హౌస్ ను చుట్టుముట్టేశారు. ఈ సంఘటన గురువారం గ్రామాన్ని సమీపంలో ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రం పంపు హౌస్ వద్ద జరిగింది. అయితే గ్రామస్తులు చేసిన ఆందోళన వల్ల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం కలగలేదు. గ్రామ పెద్దకాపులతోపాటు గ్రామస్తులు ఐకమత్యంతో చేసిన ఆందోళన చర్చనీయాంశంగా మారింది. అక్టోబర్ నెల నుంచి ఈ సంవత్సరం జనవరి వరకు చెల్లించవలసిన నగదు, బియ్యం పంపిణీ చేయకుండా ఏపీ జెన్కో అధికారులు కాలయాపన చేస్తున్నారని విమర్శలు చేస్తూ మత్స్యకార కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. సుమారు నాలుగు నెలలుగా ప్యాకేజీ ఇవ్వకుండా ఉంటే మేము ఏ విధంగా బతకాలని మత్స్యకార కుటుంబాలు ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం ఇంజనీర్ల పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. పంపు హస వద్ద జరిగిన ఆందోళన విషయాన్ని తెలుసుకున్న విజిలెన్స్ విభాగంతో పాటు ఇంజనీర్లు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్యాకేజీ చెల్లింపులు నిర్లక్ష్యంపై ఏపీ జనుకు ఇంజనీర్లతో మత్స్యకారులు గొడవ వేశారు. నాలుగు నెలల పాటు ఇంజనీర్లకు ప్రభుత్వం జీతాలు చెల్లించకపోతే ఉద్యోగాలు చేస్తారా అంటూ మీ కుటుంబాలు కూడా ఆకలితో అలమటిస్తాయా అంటూ ప్రశ్నించారు. దీంతో ఇంజనీర్లు సమాధానం చెప్పుకోలేక మౌనం వహించారు. మత్స్యకారులు చేసిన ఆందోళన న్యాయబద్ధంగా ఉన్నప్పటికీ అధికారుల వద్ద సరైన సమాధానం లేదు. చివరకు ఇంజనీర్లు రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో మత్స్యకారులు ఆందోళన విరమించుకున్నారు

# అంగన్వాడీలకు న్యాయం చేయకపోతే అధోగతే - సిఐటియు



**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరులో అంగన్వాడి కార్యకర్తలు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 31 వ రోజుకు చేరుకుంది. జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కందారపు మురళి శిబిరం వద్దకు చేరుకొని అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించుకుంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అధోగతి పడుతుందని ఆయన హెచ్చరించడం జరిగింది. పట్టణంలో అంగన్వాడీలు చేస్తున్న నిరాహార దీక్షలు సందర్శించి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము ప్రజల పట్ల అమానవియంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. మహిళన్న వివక్షణ అన్న మర్చిపోయి అంగన్వాడీలపై "ఏ స్మా" ప్రవేశపెట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. తక్షణం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకుంటు%శీ%దని ఆయన అన్నారు. రాష్ట్రంలో 33 లక్షల మంది లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 56వేల సెంటర్లో లక్ష అయిదు వేల మంది, అంగన్వాడి సిబ్బంది వీధిలో ఉండి పోరాడుతుంటే ముఖ్యమంత్రి పెదవి విప్పకపోవడం దారుణమని ఆయన అన్నారు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయమని కోరడమే అంగన్వాడీలు అన్యాయమా అని ఆయన ప్రశ్నించారు. జిల్లా అధికారులు సిడిపిఓల ద్వారా వేధింపులకు గురి చేస్తున్నారని, బెదిరింపులను అంగన్వాడిలు ఎదుర్కొంటారని అన్నారు. గూడూరు అంగన్వాడీల పోరాట పటిమను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి బాల సుబ్రహ్మణ్యం,అంగన్వాడి అధ్యక్షురాలు ఎ ఇంద్రావతి, కార్యదర్శి బియస్ ప్రభావతి,రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి ఎస్.సురేష్,మున్సిపల్ జిల్లా కార్యదర్శి బి.గోపీనాథ్,అర్. శ్రీనివాసులు,గుర్రం రమణయ్య, బి.చంద్రయ్య, ఏ.ప్రసాద్,సుబ్బయ్య,సెక్టార్ లీడర్స్ పేంచలమ్మ,మునికుమారి,లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధ నాయకుడు మేరుగ మురళీధర్.



## గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తాం:యల్లా చెంచు

## పుట్టబాబు,పులి రమేష్.

**చిట్టమూరు మేజర్ న్యూస్** ప్రజాధరణ పొందిన సమర్ధ నాయకుడు మేరుగ మురళీధర్ అని ఈశ్వరవాక సచివాలయ కన్వీనర్ యల్లా చెంచు పుట్టబాబు,అద్దెపూడి వైకాపా నాయకులు పులి రమేష్ లు అన్నారు.వైకాపా గూడూరు నియోజకవర్గ ఇన్చార్జిగా మేరుగ మురళీధర్ ను ఎంపిక చేయడంపై గురువారం గూడూరులో ఆయన నివాసంలో కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గూడూరు ఇన్చార్జిగా మురళీధర్ ను ఎంపిక చేయడంపై అధినేత జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అణగారిన, పేద, సామాన్య,మధ్యతరగతి అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే మురళీధర్ విజయానికి కష్టపడి పని చేస్తామన్నారు. 2024 ఎన్నికల్లో చిట్టమూరు మండలం ఈశ్వరవాక, ఉప్పలమర్తి పంచాయతీల పరిధిలో వైకాపా మెజారిటీకి కృష్ణపడి పనిచేస్తామని మేజర్ న్యూస్ కు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర గొప్పది

## సాగరం ఎస్సై



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** భారతీయ ప్రజాస్వామ్య సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడుతున్న పత్రికలు, మీడియా నిష్పక్షపాతంతో వ్యవహరించి, విలువలతో కూడిన పాత్రికేయ ధర్మాన్ని పాటించాలని తద్వారా సమాజానికి మేలుకొలుపుగా ఉండాలని అనంతసాగరం ఎస్సై ఎం. సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్య దినపత్రిక న్యూ ఇయర్ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.సమాజానికి ప్రజలకు పోలీసు వ్యవస్థతోపాటు పత్రికలు చేస్తున్న సేవ, అన్యాయాలను అక్రమాలను అరికట్టడంలో, వాస్తవాలను వెలికి తీయడంలో ప్రముఖ భూమిక పోషిస్తున్నాయి అన్నారు. సామాజిక రుగ్మతలను, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో పత్రికలతో పాటు ప్రజలు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ షేక్ మస్తాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ ఎస్టి మోర్చా జనరల్ సెక్రెటరీగా

## ఆవుల అరుణ్ కుమార్ నియామకం.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం అల్లిమడుగు పంచాయితీ కి చెందిన ఆవుల అరుణ్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ సీనియర్ నేతలు ఎస్టి మోర్చా జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు అప్పజెప్పారు. ఆవుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ పెద్దలు తన పై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విధి విధానాలు పాటిస్తూ ముందుకు సాగుతానని అన్నారు.

# జె పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన కాకర్



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం జనార్ధనపురం గ్రామంలో జేపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ను కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ ప్రారంభించారు ముందుగా బత్తిన వారి పల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారికి పూజా కార్యక్రమాలు జరిపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడా పోటీల ద్వారా మానసికంగా శారీరకంగా ఉల్లాసంతో పాటు దృఢత్వాన్ని పొందుతారని అన్నారు ఆటల పోటీలలో ప్రతిభను ఘనపరిచిన వారికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయూతనివ్వడంతో పాటు క్రీడాకారులకు అండగా ఉండడం ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి స్వగ్రామాలకు వచ్చే వారితో పల్లె ప్రాంతాలు కళకళలాడతాయని తెలిపారు శాంతియుతంగా స్నేహ వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో చాకలి కొండ జనార్ధనపురం గ్రామస్తులు తెలుగుదేశం నాయకులు ఉన్నారు

## ఎం ఎం సి

## ఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం





**వింజమూరు మేజర్ న్యూస్** ముస్లిం మైనారిటీ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి ఈ పోటీలను ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం జరిగింది ఆయన ముందుగా రిబ్బన్ కట్ చేసి తదుపరి ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలు స్నేహపూరిత వాతావరణంలో జరగాలని ఆయన తెలిపారు వింజమూరులోని ముస్లిం మైనారిటీ సోదరులు ఎం ఎం సి ఎల్ క్రికెట్ లీగ్ పోటీలను గడచిన 13 సంవత్సరాలుగా జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపారు గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఎం ఎం సి ఎల్ టీం వ్యవహరించడం సంతోషదాయకమన్నారు తాను మా అన్నగారు రాజమోహన్ రెడ్డి రాజకీయ ప్రవేశ సమయంలో ప్రతి గ్రామాన్ని పెరుగుతున్నప్పుడు గ్రామీణ ప్రాంతాలలో కూడా అప్పట్లోనే క్రికెట్ కిట్లను అందించాలని వివిధ పార్టీల నేతలను కోరడం ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున క్రికెట్ కిట్లు అందిస్తూ ఉండేవారని తెలిపారు నేడు ప్రపంచ స్థాయిలో ఆడుతున్న క్రీడాకారులు ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంలో నుండి వచ్చిన వారని ఆయన తెలిపారు ప్రస్తుతం క్రీడాకారులను టోర్నమెంట్స్ ద్వారా ప్రోత్సహించడం అనేది సంతోషదాయకమని తెలిపారు ఇక్కడి క్రీడాకారులే రేపు పై స్థాయిలో ఆడగలిగిన పట్టుత్వాన్ని కలిగి ఉంటారన్నారు కేవలం గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా పోటీలలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఆయన కోరారు విశ్రాంత డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే మాశిలమని క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పోటీలన్నీ స్నేహపూరిత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు సోదర భావాన్ని పెంపొందించుకొని ఇటీవల కొన్నిచోట్ల క్రీడా పోటీలలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం మనం చూస్తున్నామని అలాంటివి కాకుండా క్రమ శిక్షణాయతమైన వాతావరణంలో ఈ పోటీలు జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ రేవులూరి శ్రీనివాసులు రెడ్డి ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి షేక్ తాడిచెట్ల కాలేశా షేక్ కరీం ఎన్ రాయుడు జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి భయపరెడ్డి విజయ్ కృష్ణారెడ్డి షేక్ రఫీ డి జై సింహ రెడ్డి అంకెనపల్లి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు

### రైతులే లక్ష్యంగా వరుస దొంగతనాలు.

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో రైతులే లక్ష్యంగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పంట పొలాల్లోని విద్యుత్ మోటార్లు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు సోలార్ ప్యానల్ రోజుకు ఒక పంచాయతీలో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. నెల రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పోలీసుల నుండి స్పందన కరువైంది. బాధితులు ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేసులు నమోదు చేయడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి మినుము పొగాకు శెనగ జొన్న వివిధ రకాల పైర్లు సాగులో ఉండగా విద్యుత్ ఉపకరణాల దొంగతనాల బెడద రైతులను వెంటాడుతుంది అందులో భాగంగానే నాలుగు రోజుల క్రితం ఇరిగేషన్ కార్యాలయం బుధవారం రాత్రి వ్యవసాయ శాఖ కార్యాలయం లో దొంగతనాలు జరగడం పరిపాటిగా మారింది ప్రభుత్వ కార్యాలయాలలో దొంగలు పడితే విలువైన రికార్డులు పోతాయనే భయం అధికారుల్లో నెలకొంది. సీరియల్ దొంగతనాలపై ఇప్పటికైనా పోలీసులు సమగ్రమైన విచారణ జరిపి తమకు అండగా నిలవాలని రైతులు అధికారులు కోరుకుంటున్నారు.

# సంక్రాంతి పండక్కి ఊరికి వెళ్తున్నారా...

**అయితే మీ ఇల్లు జాగ్రత్త..**

**ఊరిల్లే ముందుపోలీసులకు సమాచారం అందించండి..**

**తాళం వేసి తలుపులకు అడ్డంగా పరదాలువేసి**

**ఉంచండి.**

**ఇంట్లో విలువైన వస్తువులు అసలు ఉంచకండి..**

**పోలీసులు వారు చెప్పే సూచనలు పాటించండి..**

**సి. ఐ.రవి నాయక్...**

**ఎస్సై నాగార్జున రెడ్డి...**



**సంగం.మేజర్ న్యూస్.**స్వగ్రామాన్ని వదిలి,పట్టణాల్లో వుండే వారు, సంక్రాంతి పండగకు కుటుంబ సభ్యులు బంధువులసమక్షంలో పండగ జరుపుకోవడానికి, తాళం ఇంటికి వేసిస్వగ్రామాలకు వెతుంటారు.పండగ జరుపుకుని తిరిగి ఆనందంగా ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగుల గొట్టి, ఇంట్లో దొంగలు పడి,ఇంట్లో దాచుకున్న సొమ్ములు, బంగారు నగలుదోచుకుని పోవడం. జరుగుతూ ఉంటాయి. అని సిఐ రవిరవి నాయక్. ఎస్సై నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.మీ ఆనందం ఆవిరై పోయి ఇంటియజమానులు తీవ్ర ఆందళనకు గురి కావడంజరుగుతుంటుంది. కావున పండక్కి తమ ఊర్లకువెళ్ళే ప్రతి ఒక్కరు ఈ క్రింది జాగ్రత్తలు పాటించిపోలీస్ శాఖ తరఫునసూచిస్తున్నాము. సంక్రాంతి పండుగకి ఊరికివెళ్లాలనుకునేవారు సాధ్యమైనంతవరకు ఇల్లుఖాళీ చేసి వెళ్ళకుండా, ఇంటి వద్ద ఎవరో ఒకరిని వదిలి ఇంటి వద్ద ఉంటే మంచిది అని సూచించారు.ఒకరు ఉండేలా చూసుకోవాలి ఒకవేళ ఊరేల్లె ముందు పోలీసులకు సమాచారం అందించండి.తాళం వేసి తలుపులకు అడ్డంగా పరదల వేసి ఉంచండిఇంట్లో విలువైన వస్తువులు అస్సలు ఉంచకండి పోలీసులు వారు చెప్పే సూచనలు పాటించండి.ఇంటివద్ద ఎవరిని ఉంచే పరిస్థితి లేకపోతే, పక్క ఇంటివారినైనా తమ ఇంటి వైపు ఒక కన్ను వేసిఉంచమని చెప్పండి ఊరికి వెళ్లేముందు ఇంటిలో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారుఆభరణములు ఉండకుండా జాగ్రత్త వహించండి వీలైతే బ్యాంకు లాకర్ లో నగదును మరియుబంగారు ఆభరణములను దాచుకుని వెళ్ళవలెను.బ్యాంక్ లాకర్ లేని వారు నమ్మకం ఉన్నబంధువులు లేదా స్నేహితుల వద్ద ఉంచి వెళ్ళవలెను. పండుగల వేళ బస్ స్టేషన్లు కిక్కిరిసి ఉండటం సహజం. ఆ సమయంలో బస్సు ఎక్కే క్రమంలో దొంగలు మీ పక్కన తోసుకుంటూవెళ్లి మీ పాకెట్ లో ఉన్న డబ్బులు, మొబైల్ ఫోన్లు కొట్టివేయడం మరియు మహిళల మెడలోనుండి బంగారు గొలుసులు తెంపుకొని పారిపోవడం చేస్తుంటారు. కావున బస్సు ఎక్కేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించి,గమ్యానికి జాగ్రత్తగా చేరి,సంక్రాంతి పండుగనుమీ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలనివారు సూచించారు.

## గుణపాడులో విశ్రాంత ఉపాధ్యాయులు రామిశెట్టి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.






### రెడ్ క్రాస్ సంస్థకు రక్తాన్ని అందజేసిన యువత.

**చిట్టమూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,గుణపాడులో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.విశ్రాంత ఉపాధ్యాయులు కె రామిశెట్టి, ఉపాధ్యాయ బృందం మరియు యువత ఆధ్వర్యంలో నెల్లూరుకు చెందిన రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో రక్తాన్ని సేకరించారు.ఉపాధ్యాయులు,స్థానిక యువకులు 38 మంది రక్తాన్ని అందజేశారు.స్థానిక యువత భాగస్వామ్యంతో ఇప్పటివరకు ఎనిమిది రక్తదాన శిబిరాలను నిర్వహించామన్న నిర్వాహకులు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున వచ్చి రక్తాన్ని అందజేసి,జయప్రదం చేస్తున్న వారికి ఉపాధ్యాయులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎనిమిది మంది మహిళలు రక్తదానం చేసి భాగస్వామ్యం కావడంపై మహిళా రక్తదాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ కోఆర్డినేటర్ మధు సూదన్ రావు,ఉపాధ్యాయులు మురళి,రమేష్,కస్తూరి బాబు, నారాయణ రావు,ఆన్సర్, నాగూరు,వెంకటరమణయ్య, హరికృష్ణ, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అవగాహన

## కొరకు విక్ సిత్ భారత్ యాత్ర

**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని చిట్టేడు గ్రామంలో గురువారము విక సిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు.భారత ప్రధాని నరేంద్రమోడీనాయకత్వంలో భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరాలలో చేపట్టిన సంక్షేమ పథకాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వికసిత్ సంకల్పయాత్ర సాగుతుందని బి జే పి కోట మండల అధ్యక్షులు సారంగం రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 15వ ఆదివాసీ గౌరవ్ దివస్సందర్భంగాఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీజెండాఊపిలాంచనంగాప్రారంభించారన్నారు.గడచిన పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమాలను గ్రామస్థాయిలో వివరించేందుకు ప్రత్యేకంగా ఐదు ఐసీఈ వ్యాన్లను ఏర్పాటు చేశారన్నారు . ఈ వ్యాన్‌లు జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయితీల్లో కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమాలపై ప్రచారాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.

.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్నిరూపొందించారన్నారుమోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, అనగారిని వర్గాలకు సామాజిక భద్రత కింద పీఎం అటల్ పెన్షన్, రైతు సంక్షేమం కోసం పీఎం కిసాన్ యోజన, చారిత్రక కేంద్రాల పునరుద్ధరణ, అంకుర భారత్, ప్రగతి ప్రధాన్ కింద అమృత భారత స్టేషన్లో రైళ్లు వంటి ఎన్నో ఆర్థిక అభివృద్ధి పథకాలతో, సంక్షేమ పథకాలతో పది సంవత్సరాల భారతీయ జనతా పార్టీ పాలనలో చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో భారతదేశంలోఅభివృద్ధిచెందుతుందన్నారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజమ్మ, ఏపి ఎం రత్నయ్య,పంచాయతీ సెక్రటరీ సుమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, POONAMCHANDJI SOHANRAJ (Old Name) resident of D.No. 14-1-230, Devi Reddy Vari Street, Near Rajratan Jewellers,Kapu Street, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SOHAN RAJ SAIT S/o POONAMCHAND (New Name).**

**LOSS OF PASSPORT**

I, PYDIMARRY BALA BHARATHI W/o PYDIMARRY SRIRANGANATH, presently residing at D.No. 20-1A-8-38/12, Rithvik Villa, Putha Estates, 6 th Cross Road, Nellore-524004, SPSR Nellore Dt.A.P, India affirm that my Original Passport bearing **No. A9855597** issued at Hyderabad was lost by me while I was obtaining Xerox copies on the way Putha Estates to VRC Centre, Nellore on 08-01-2024. Finder Please inform at the above address.

## ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి కావలి పట్టణ నూతన కమిటీ నియామకం.



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరతో కావలి మండల టౌన్ నూతన కమిటీ లనుఎన్నుకున్నారు. ఎంఎస్పి కావలి నియోజకవర్గం అధ్యక్షులు అక్కిలి గుంట ఏసు మాదిగ ఉపాధ్యక్షులు కత్తి శివయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి చేవూరు మాదిగ ఎం ఎల్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండయ్య మాదిగ ఎం ఈ ఎఫ్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షురాలు గెరా జానకి మాల పాల్గొని వారికి నూతన కమిటీ నిర్మాణానికి మంచి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## క్రికెట్ టోర్నీతో సోమశిల లో సంక్రాంతి సందడి

### హెల్పింగ్ హార్ట్స్ సహకారం





**అనంతసాగరం(మేజర్‌న్యూస్)** అనంతసాగరం మండలం సోమశిల లోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. గత ఏడాది నుండి పడమటి కమ్మంపాడు గ్రామానికి చెందిన హెల్పింగ్ హార్ట్స్ సంస్థ క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తోంది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సోమశిల ఎస్సై కే. బోజ్యా నాయక్, కలువాయి ఎస్సై ఏ. అయ్యప్ప టోర్నీని ప్రారంభించారు. డాక్టర్ జి ఎస్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు రొండా వెంకటరమణారెడ్డి, సంస్థ సభ్యుల సహకారంతో సోమశిల ప్రాజెక్టు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం మంచి సంప్రదాయం అని సోమశిల ఎస్సై అన్నారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు, క్రీడా స్ఫూర్తిని, జట్టు భావనను పెంపొందిస్తాయని క్రమశిక్షణతో మెలిగి టోర్నీని విజయవంతం చేయాలని వ్యవస్థాపకులు రమణారెడ్డి అన్నారు. సేవే పరమావధిగా పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, క్రీడలను ప్రోత్సహించడం తద్వారా ఆహ్లాదకర పండుగ వాతావరణాన్ని నెలకొల్పడం శుభదాయకం అని కలువాయి ఎస్సై అన్నారు. క్రీడా స్ఫూర్తితోనే టోర్నీ ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు జంజం నారాయణ, యు నాగరాజు, క్రీడాకారులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# పార్టీ మారాల్సిన అవసరం నాకులేదు -ఎంపీ ఆదాల






### అవాస్త ప్రచారాలను నమ్మవద్దు

### వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా రూరల్ నుంచి నేనే పోటీ చేస్తున్న ఎంపీ

### నేతాజీ నగర్ లో రూ.1.40 కోట్లతో అభివృద్ధి నిర్మాణ పనులకు శ్రీకారం

### అభివృద్ధి ప్రదాతకు ఘన స్వాగత సుమాంజలి పలికిన 33వ డివిజన్ ప్రజలు

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......** తాను రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతున్న తరుణంలో చూసి ఓర్వలేక తాను పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారాన్ని ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్నారని, అటువంటి అసత్య పచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా 2024 ఎన్నికల్లో తానే పోటీ చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కలగానే మిగిలిపోయిన తమ విజ్ఞప్తి నేడు కార్యరూపం దాల్చడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆనందం అంబరానంటి సంబరాల్లో మునిగిపోయారు. తమ చిరకాల కోరిక కార్యరూపంలోకి వస్తుందా లేదా అనే మీమాసం ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి ఆ ప్రాంతంలో పరిష్కారానికి నోచుకోని విజ్ఞప్తిని నేడు వారి సమక్షంలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గురువారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని రూ. 1.40 కోట్లతో నిర్మించనున్న వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 33 డివిజన్లో అత్యధికంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు తమకు ఎంతో అవసరమైన కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. స్థానిక ప్రజల విజ్ఞప్తిని, 33వ డివిజన్ ఇన్చార్జ్ బెజవాడ మేఘనాథ్ సింగ్ అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి 33వ డివిజన్లో ప్రజల అవసరాలు కనుగుణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు అవసరమైన నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం ఆ ప్రాంత ప్రజల ఆనందోత్సవాల మధ్య అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. కార్పొరేషన్ నుంచి రూ.10లక్షలు, ఎంపీ ల్యాండ్స్ నుంచి రూ. 10లక్షలు నిధులు మంజూరు చేసి 20 లక్షల రూపాయలతో 33వ డివిజన్లోని నేతాజీ నగర్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తాము ఎప్పటి నుంచో ఎంతోమంది ప్రజా ప్రతినిధులను అడిగినా కూడా పట్టించుకోని సమయంలో రూరల్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులను మొదలుపెట్టెందుకు శంకుస్థాపన చేయడం అభినదనీయమని స్థానికులు ఎంపీ ఆదాలపై ప్రశంసల జల్లు కురిపించారు. అభివృద్ధిని ఆకాంక్షించే పేదల పక్షపాతి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి 33వ డివిజన్ ప్రజలు అపూర్వ ఘన స్వాగతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్ చార్జీ అలగర ప్రభాకర్, సచివాలయం కన్వీనర్ అశోక్ దాసు, నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, దక్షణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ, పాలకీర్తి రవి, స్వర్ణ జీవన్ ప్రసాద్, మేఘనాథ్ సింగ్ ,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకోండి.



### సిపిఎం నేత చాపల వెంకటేశ్వర్లు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట మండలంలోని పలు రియల్ ఎస్టేట్ వెంచర్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని సిపిఎం బృందం చాపల వెంకటేశ్వర్లు బి గోపాలయ్య చేజర్ల చంద్రకళ లు నాయుడుపేట తాసిల్దార్ ని కలిసి గురువారం నాడు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నేత చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయుడుపేట మండలంలో పండ్లూరు దగ్గర ఉన్న ఓ ప్రైవేట్ పరిశ్రమ సమీపంలో మామిడి కాలువ ను సైతం కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వెంచర్ నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్నారని తెలిపారు. ఈ ప్రదేశం ముంపు ప్రభావిత ప్రదేశంలో ఉండడంతో ఈ వెంచర్ లో క్రయవిక్రయాలు జరిపిన వాళ్ళు సైతం మునిగిపోవడం ఖాయమని తెలిపారు. షుగర్ పరిశ్రమ పక్కనున్న వెంచర్ కూడా ఇదే పరిస్థితి నెలకొందని తెలిపారు. నాయుడుపేట పట్టణంలో పిచ్చిరెడ్డి తోపు లో ఉన్న వెంచర్ కూడా సరైన అనుమతులు లేకుండానే ప్లాట్లు అమ్మేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించకుండా అమ్మకాలకు తెర లేపారని ఆయన అన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధించిన అధికారులు మౌనవ్రతం ఎందుకు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మండలంలో అనేక వెంచర్లు ప్లాన్ అప్రూవల్ లేకుండా ఖాతాదారులను నిలువున మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వెంచర్ల యజమానులు ప్రభుత్వానికి పన్నులు కూడా చెల్లించకుండా అడ్డగోలుగా ప్లాట్లు వేసి అమ్ముతున్నారని పేర్కొంటూ, పుట్టగొడుగుల్లా వస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రియల్ ఎస్టేట్ వెంచర్లపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఈ రియల్ ఎస్టేట్ మాయగాళ్లు పక్కనే ఉన్న ప్రభుత్వ భూములు సైతం కబ్జా చేసి తప్పుడు సర్వే నెంబర్లు వేసి అమ్మేస్తున్నారని తెలిపారు.

## ఉత్సాహంగా ఆడుదాంఆంధ్రా టోర్నమెంట్స్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో, స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌జె కళాశాలలో రెండవరోజైనగురువారం ఆడుదాంఆంధ్రా క్రీడాపోటీలను ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ప్రారంభించారు. ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం ఫటిల్ బ్యాటింగ్ చేశారు. ఈసందర్భంగా ఎంపిడివో ప్రసంగిస్తూ ఆటలు,క్రీడలు యువతకు ఎంతో ప్రయోజనకరమని, సమాజంలో అందరూ తమవంతుగా క్రీడలను ప్రోత్సహించాలని విద్యార్థులు, యువత ఆసక్తిచూపి ప్రావీణ్యత సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆటలు,క్రీడలను ప్రోత్సహిస్తుంటారని, ప్రత్యేకంగా ఆడుదాంఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. మండలస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా నెల్లూరుపాళెం సచివాలయం నుండి సి.హెచ్.కార్తీక్, ఏ.అశోక్‌లు గెలుపొందారని, ఈనెల 24వతేదీనుండి నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి పోటీలకు వారు ఎంపికయ్యారని ఎండివో ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. క్రికెట్‌సెమీఫైనల్ పోటీలు ముగివాయన్నారు.శుక్రవారం ఉదయం డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజిలో ఫైనల్స్ జరుగుతాయన్నారు. శుక్రవారం మహిళలకు బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు కూడా నిర్వహిస్తామని ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో శాప్‌డైరెక్టర్ కాలువనరశింహులు, ఆత్మకూరు డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నతపాఠశాల పి.డి తిరుపతయ్య, ఇతర పిడిలు షరీఫ్, కృష్ణయ్య, మహిమలూరు పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావంగా సిపిఎం నిరసన



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో గురువారం అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. 31రోజులుగా న్యాయమైన కోర్కెల సాధనకోసం అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరవధిక సమ్మె చేపట్టి కొనసాగిస్తున్న విషయం తెల్సిందే. ప్రభుత్వం వారి న్యాయమైన కనీసవేతనాలు, వేతనాల పెంపుకు నిర్ణయం తీసుకోనకుండా అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయాల సిబ్బందిద్వారా నిర్వహించేందుకు యత్నించడం, 5వతేదీలోగా విధుల్లో చేరకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం, తదుపరి తాజాగా ఎస్మాచట్ట ప్రయోగం చేయడంతోపాటు అంగన్‌వాడీకార్యకర్తలు, సహాయకులకు షోకాజ్‌నోటీసులు జారీచేసే యత్నం చేయగా వారు తిరస్కరించడంతో అంగన్‌వాడీ కేంద్రాల గోడలకు, వారి ఇళ్ళకు నోటీసులు అంటించారు. ఈపరిస్థితిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ వైఖరికి, ఉద్యమ అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వంపై వారు తీవ్రంగా విమర్శలు చేశారు. ఈకార్యక్రమంలో పిసిఎం పట్టణ కార్యదర్శి కె.దేవిద్‌రాజు, జిల్లా కౌలురైతుసంఘ నాయకుడు జి.లక్ష్మీపతి, రైతుసంఘ మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం నాయకుడు ఎం.నాగేంద్ర, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగమ్, పలువురు సిపిఎం, అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, అంగన్‌వాడీలపట్ల కక్షసాధింపు విడనాడాలని సిపిఎం, సిఐటియు, రైతుసంఘ నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.ఆత్మకూరులో.అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె గురువారానికి 31వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం తాము 31రోజులుగా నిరవధికసమ్మె చేస్తున్నామని, అయినా ముఖ్యమంత్రి స్పందించడంలేదని, కానీ అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయాల సిబ్బందిచేత విధులు నిర్వహింపజూనడం, ఈనెల5వతేదీనుండి విధుల్లో చేరకుంటే చర్యలని బెదిరించడం, తాజాగా ఎస్మాచట్టం ప్రయోగించడం, అనంతరం షోకాజ్‌నోటీసులు జారీచేసేలా నిర్ణయించడం, 10రోజులగడువు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామని చెబుతుండడం తదితర ఉద్యమ అణిచివేతచర్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ పట్ల కక్షసాధింపు ధోరణి విడనాడి న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.దేవిద్‌రాజు, సిఐటియు జిల్లా నాయకుడు జి.శివప్రసాద్, మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, జిల్లా కౌలురైతుసంఘ ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మీపతి, యుటిఎఫ్, జనవిజ్ఞానవేదిక నాయకుడు హెచ్.హరికృష్ణ, తదితరులు ప్రసంగించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ కనీసవేతనాలు చెల్లించాలని, సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్లను ఆమోదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టార్ లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేయాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆస్తుల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదకరమైన ల్యాండ్‌టైటిలింగ్‌యాక్ట్22 ను రద్దు చేయాలని ఆత్మకూరు న్యాయవాదులు, సంయుక్తకిసాన్‌మోర్చా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ యాక్టుకు వ్యతిరేకంగా గురువారం ఆత్మకూరులో న్యాయవాదులు, సంయుక్తకిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈచట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరచాలన్న లక్ష్యంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక సెషన్స్‌కోర్టు వద్దనుండి పట్టణంలో ర్యాలీ కొనసాగించారు. ఈచట్టం వలన కలిగెడి నష్టాలను వివరించే కరపత్రాలను వారు పంపిణీ చేశారు. ల్యాండ్‌టైటిలింగ్ చట్టం అమలైతే ప్రజల భూహక్కులకు భంగం వాటిల్లనుందని, లేనిపోని వివాదాలకు దారితీస్తుందని, హక్కులు ప్రశ్నార్థకమవుతాయని, హక్కులు కోల్పోయే ప్రమాదం పొంచిఉందని వారు పేర్కొంటూ ప్రజలంతా ఈచట్టం గురించి తగిన అవగాన పొందాలని, సంయుక్త ఉద్యమానికి సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు కె.వి.శేషారెడ్డి, ఎల్.వి.రమణయ్య, ఏ.మధుసూధనరావు, శిరాజుద్దీన్, నజీర్, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ఆత్మకూరు మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, జిల్లా కౌలురైతుసంఘ ప్రధానకార్యదర్శి మూలి వెంగయ్య, నాయకుడు జి.లక్ష్మీపతి, పలువురు వివిధ సంఘాల ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావంగా సిపిఎం నిరసన



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో గురువారం అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. 31రోజులుగా న్యాయమైన కోర్కెల సాధనకోసం అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరవధిక సమ్మె చేపట్టి కొనసాగిస్తున్న విషయం తెల్సిందే. ప్రభుత్వం వారి న్యాయమైన కనీసవేతనాలు, వేతనాల పెంపుకు నిర్ణయం తీసుకోనకుండా అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయాల సిబ్బందిద్వారా నిర్వహించేందుకు యత్నించడం, 5వతేదీలోగా విధుల్లో చేరకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం, తదుపరి తాజాగా ఎస్మాచట్ట ప్రయోగం చేయడంతోపాటు అంగన్‌వాడీకార్యకర్తలు, సహాయకులకు షోకాజ్‌నోటీసులు జారీచేసే యత్నం చేయగా వారు తిరస్కరించడంతో అంగన్‌వాడీ కేంద్రాల గోడలకు, వారి ఇళ్ళకు నోటీసులు అంటించారు. ఈపరిస్థితిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ వైఖరికి, ఉద్యమ అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వంపై వారు తీవ్రంగా విమర్శలు చేశారు. ఈకార్యక్రమంలో పిసిఎం పట్టణ కార్యదర్శి కె.దేవిద్‌రాజు, జిల్లా కౌలురైతుసంఘ నాయకుడు జి.లక్ష్మీపతి, రైతుసంఘ మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం నాయకుడు ఎం.నాగేంద్ర, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగమ్, పలువురు సిపిఎం, అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళాకార్యకర్తలు పాల్గొన్నారు

## సామాజికసమతాసంకల్ప కార్యక్రమం నేడే



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో శుక్రవారం ఉదయం 8గంటలకు సామాజికసమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా మానవహారం నిర్వహిస్తామని స్థానిక మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మానవహారం నిర్వహిస్తామని, అనంతరం అక్కడనుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి నినాదాలతో ర్యాలీ నిర్వహిస్తామని నాగేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, అనధికారులు, అన్నీ రాజకీయపార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని నాగేశ్వరరావు కోరారు.

# రైతులే లక్ష్యంగా వరుస దొంగతనాలు.



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో రైతులే లక్ష్యంగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పంట పొలాల్లోని విద్యుత్ మోటార్లు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు సోలార్ ప్యానల్ రోజుకు ఒక పంచాయతీలో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. నెల రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పోలీసుల నుండి స్పందన కరువైంది. బాధితులు ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేసులు నమోదు చేయడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి మినుము పొగాకు శెనగ జొన్న వివిధ రకాల పైర్లు సాగులో ఉండగా విద్యుత్ ఉపకరణాల దొంగతనాల బెడద రైతులను వెంటాడుతుంది అందులో భాగంగానే నాలుగు రోజుల క్రితం ఇరిగేషన్ కార్యాలయం బుధవారం రాత్రి వ్యవసాయ శాఖ కార్యాలయం లో దొంగతనాలు జరగడం పరిపాటిగా మారింది ప్రభుత్వ కార్యాలయాలలో దొంగలు పడితే విలువైన రికార్డులు పోతాయనే భయం అధికారుల్లో నెలకొంది. సీరియల్ దొంగతనాలపై ఇప్పటికైనా పోలీసులు సమగ్రమైన విచారణ జరిపి తమకు అండగా నిలవాలని రైతులు అధికారులు కోరుకుంటున్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె విరమణ-జేఏసీ.



**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పార్ట్ టైం కేజీబీవీల సమస్యలపై సమగ్ర శిక్ష జిల్లా ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష లోఉన్న అన్ని విభాగాలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ, సమాన పనికి సమాన వేతనం, గ్రాడ్యుటి అమలు, ఎక్స్ గ్రేషియో అమౌంట్ పెరుగుదల, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఖచ్చితమైన జాబ్ చార్ట్ఇవ్వాలని తదితర 16 న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా, పై సమస్యలపై గత డిసెంబర్ 20వ తారీకు నుంచి జనవరి 10వ తారీఖు వరకు సమ్మె నిర్వహించారు. 10వ తారీఖున ప్రభుత్వంతో రాష్ట్ర జేఏసీ చర్చలు జరపగా చర్చలు సఫలం అయ్యాయి. జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లుజేఏసీ జిల్లా కమిటీ తెలిపారు. అందువల్ల దాదాపు 22 రోజులపాటు జరిగిన సమ్మె విరమిస్తున్నట్లు గురువారం నుండి జిల్లా సమ్మె నోటీసు ఇచ్చిన ఉద్యోగులందరూ విధులకు హాజరవుతున్నట్లునెల్లూరు జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి కి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు . గురువారం నుండి విధులలో పాల్గొంటున్నట్లు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పార్ట్ టైం కేజీబీవీల ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నెల్లూరు జిల్లా శాఖ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏ ఎం ఓ జి. సుధీర్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకూ వెళ్ళండి ..

**- వైసీపీ వైఫల్యాలను వివరించండి**

**- ఎన్నికల్లో వైసీపీ కి బుద్ధి చెప్పండి**

**- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన దుగ్గిశెట్టి సుజయ్ బాబు.**



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో ఉన్న ప్రతి గడపకు జన సైనికులు వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు అన్నారు. గురువారం నగరంలోని మాగుంట లేఔట్ లో ఆయన 54 డివిజన్ ల ఇన్చార్జిలు, నెల్లూరు సిటీ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. జనసేనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ ప్రభుత్వంలో సామాన్యుడు బతకలేడన్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. నిత్యవసర సరుకులతో పాటు విద్యుత్ , బస్ ఛార్జీలు విపరీతంగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాగే తమ పిల్లల భవిష్యత్తుకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేదని విమర్శించారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా .. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని పూర్తిగా మరిచి ప్రజల ప్రాణాలతో ఈ ప్రభుత్వం ఆడుకుంటుందని ఎద్దేవా చేశారు. కేవలం 60 రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వం పతనం కాబోతుందని, రాబోయేది జనసేన , టీడీపీ ఉమ్మడి ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. పొత్తులో భాగంగా నెల్లూరు సిటీ , నెల్లూరు రూరల్ లో ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం చివరి లో జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మన క్రాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ ఎన్నికలో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగరంలోని 54 డివిజన్లో ఇన్చార్జిలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను అమ్ముకునే మీరా మమ్మల్ని విమర్శించేది?

## కందల కృష్ణారెడ్డి సూటి ప్రశ్న.



**నాయుడుపేట (మేజర్ న్యూస్)** గతం నుంచి ప్రభుత్వ స్థలాలను అమ్ముకుంటూ అక్రమార్గంలో సంపాదించే బాలిరెడ్డి తమను విమర్శించడం ఆశాస్పదంగా ఉందని నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి విమర్శించారు. నాయుడుపేట లోని తన స్వగృహంలో గురువారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కందల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ స్థాయి గురించి మాట్లాడారట ప్రభుత్వ స్థలాలను అక్రమంగా అమ్ముకునే బాలిరెడ్డికి లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వ వైద్యశాలకు అవసరంలేని విలువ లేని స్థలాన్ని ఇచ్చి కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని అక్రమ మార్గంలో సొంతం చేసుకున్న బాలిరెడ్డి నీతి వాక్యాలు వల్లించడం హాస్యాస్పదంగా ఉందని కృష్ణారెడ్డి విమర్శించారు. అతి త్వరలో తమ ప్రభుత్వం రాబోతుందని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ స్థలాలను కాపాడుకుంటామని ఆయన హెచ్చరించారు. సంచార జాతులు నివాసం ఉంటున్న ప్రాంతంలోని ప్రభుత్వ స్థలాన్ని సుప్రీంకోర్టు నిర్ణయంగా చూపుతూ అక్రమంగా ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు నిమ్మకు నిరుత్తినట్టుగా ఉండడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రెండు రోజుల క్రితం తాము అక్రమ కట్టడాలను ఎందుకు తొలగించకూడదని నోటీసులు ఇవ్వవలసినదిగా మున్సిపల్ కమిషనర్ కోరగా మున్సిపల్ కమిషనర్ సరిగా స్పందించకుండా ఉండడానికి కారణమేమిటో ప్రజలందరికీ తెలుసునని కందల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందల కృష్ణారెడ్డి తో పాటు ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, నిత్య కృష్ణారెడ్డి, సులేమాన్, కొండూరు కృష్ణమూర్తి, రెహమాన్, మన్నూరు వెంకటేశ్వర్లు, చరణ్ మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లో ముగిసిన డిగ్రీ మూడవ , ఐదవ సెమిస్టర్ పరిక్షలు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో డిసెంబర్ 18 నుంచి డిగ్రీ పరిక్షలు మొదలయినాయి. గురువారం నాడు ఆఖరి రోజు మధ్యాహ్నం జరిగిన డిగ్రీ మూడవ సెమిస్టర్ (రెగ్యులర్ )పరీక్షలో మొత్త%శ్ీ% 51 మంది విద్యార్థులుగాను 43 మంది విద్యార్థులు హాజరు అయినారు ఈ పరీక్షలకు 8 మంది విద్యార్థులు గైర్హాజరు అయినారు. ఐదవ సెమిస్టర్ (సప్లమెంటరీ) పరీక్షలో మొత్తం 352 మంది విద్యార్దులు గాను 337మంది విద్యార్దులు హాజరు అయినారు. ఈ పరిక్షలకు 15 మంది విద్యార్దులు గైర్హాజరు అయ్యారు. ప్రతి పరిక్షా కేంద్రంలో ప్రభుత్వం వారు నిర్దేశి%శ్ీ%చిన ప్రకారం కోవిడ్ %--% 19 నిబంధనలను పాటిస్తూ విద్యార్దులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతించడం జరిగింది. ప్రతి పరీక్షా కేంద్రంలో మాస్కులు ను తప్పనిసరి చేస్తూ భౌతిక దూరం పాటిస్తూ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పరీక్షల నిర్వాహణాధికారి డా.ఆర్.మధుమతి తెలిపారు. ఈ పరిక్షలు విజయవంతంగా ముగియడానికి కారణమైన విద్యార్థులకు, తల్లితండ్రులకు , కళాశాల యాజమాన్యానికి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అధికారులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ రోజుతో డిగ్రీ పరీక్షలు ముగిసినవి. పరీక్షల నిర్వహణలో సహకరించిన కళాశాలల ప్రిన్సిపాల్స్ కు మీడియా అందరికి హృదయపూర్వకమైన దాన్యవాదాలు తెలియజేశారు.

## రికార్డులు తనిఖీ చేసిన డీటీవో



**ఉదయగిరి మేజర్ న్యూస్.** స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో గురువారం జిల్లా ఖజానాధికారి గంగాద్రి రికా ర్డు లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా కార్యాలయంలో రికార్డుల త నిఖీ చేపడుతున్నామన్నారు. తనిఖీల్లో లోపాలను గుర్తించి సిబ్బంది సూచనలు ఇస్తామన్నారు. అదనంగా నిధుల చెల్లింపులు జరిగి ఉంటే రికవరీ విధిస్తామన్నారు. జిల్లాలో కావలి, వింజమూరు. ఉదయగిరి, ఆత్మకూరు మండలాల్లో నూతన సబ్ ట్రెజరీ భవనాలు పూర్తయ్యాయన్నారు. కోవూరు కార్యాలయ నిర్మాణానికి టెండర్లు పిలవడం జ రిగిం దన్నారు. బుచ్చిలో స్థలం సమస్య ఉండగా, పొదలకూరు భవన నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. నెల్లూరు ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీవో మమత, సీ నియర్ అకౌంటెంట్లు బొమ్మతట్టు శ్రీహరి, కిశోర్ కు మార్, తనిఖీ అధికారులు మోషే మధుబాబు, నరేంద్ర, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీద జన్మదిన వేడుకలు



**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో గురువారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు చింతనబోయిన శివకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర 54వ జన్మదిన వేడ ంకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఆయన భవిష్యతు లో మరెన్నో ఉన్నత పదవులు ఆధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు నాయకులు ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్, టీడీపీ నాయకులు మాబాషా, ఖాన్నా, చల్లా ప్రసాద్, సందానీ, గడ్డం నాయుడు, సురేష్, జల్సాయాదవ్, హరీష్, అంబటి మస్తాన్, కొండలరావు, హరికృష్ణ, వెంగళరావు, సుహేల్, పిచ్చయ ఈశ్వరయ్య, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో శుక్రవారం నిర్వహించే వైసీపీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ జి.ఓబులరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డిలు పాల్గొం టారన్నారన్నారు. అలాగే శకునాలపల్లి పంచాయతీ కుర్రపల్లి గ్రామంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమృతార్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తారన్నారు. కావున మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సయ్యద్ గౌస్మొహిద్దీన్, ఉప సర్పంచ్ ముర్తుజా, మాజీ వైస్ ఎంపీపీ బీ.శ్రీనివాసులు, నాయకులు ఎస్థానీ, ఉప్పుటూరి శ్రీనివాసులు, చేజర్ల సుధాకర్రెడ్డి, నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మెగా క్రికెట్ టోర్నమెంట్

**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలోని గుడినరవ గ్రామ ఎస్సీ కాలనీ క్రీడా మైదానంనందు ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మెగా క్రికెట్ టోర్నమె మెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోటీల్లో విజేతలైన వారికి ప్రథమ రూ.25 వేలు, ద్వితీయ రూ.15 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తిగల వారు రూ.550లు ఎంట్రీ ఫీజు చెల్లించి 79048281890 అనే నెంబర్ కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసకోవాలని వారు కోరారు.

## విధుల్లో చేరిన ఉద్యోగులు



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం విధుల్లో చేరుతు న్నట్లు ఎంఈవో మస్తాన్వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్లతో సీఆర్ఎంటీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు గతనెల 20వ తేదీ నుంచి సమ్మె చేపడుతున్నామన్నారు. బుధవారం ప్రభు త్వంతో ఉద్యోగ సంఘ నాయకులు జరిగిన చర్చల్లో సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముడుమాల రాకతో ఉదయగిరి బిజెపిలో నూతన ఉత్సాహం



**వింజమూరు మేజర్ న్యూస్** యువకుడు విద్యా ప్రదాత సమాజ సేవకుడు రాజకీయ అనుభవశాలైన ముడమాల రమేష్ రెడ్డి బిజెపిలోకి రాజకీయ ప్రవేశం చేయడంతో ఉదయగిరి బిజెపిలో నూతన ఉత్సాహం వచ్చినట్లయింది ఆయన తన స్వగ్రామమైన సీతారాంపురం కావలి జవహర్ భారతి కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలనే కోరికతో ఎంఎంఆర్ ట్రస్టులు ఏర్పాటు చేసి వివిధ రకాలైన సేవలను అందిస్తూ ప్రజల హృదయాలను చూరగొన్నారు అయనతన ట్రస్టు ద్వారా ఉచితంగా ట్యూషన్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందజేస్తున్నారు సీతారాంపురం ఉదయగిరి గంగిరెడ్డిపల్లి జలదంకి మండలం జమ్మలపాలెం గట్టుపల్లి వేములవేములపాడు గ్రామాలలో కొండాపురం మండలంలో గరిమినపెంట గ్రామాలలో ట్యూషన్లను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యార్థులకు విద్యను చెప్పిస్తున్నారు అంతేకాకుండా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు గ్రూపుల్లో కానిస్టేబుల్స్ మరియు ఆర్మీకి సంబంధించి ఉచితంగా శిక్షణను అందించి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రమేష్ రెడ్డి యువతకు ఆదర్శప్రాయుడయ్యాడు అంతేకాకుండా ఆయన చదువుతున్న సమయంలో స్నేహ బృందం అలాగే బంధు వర్గం ఎక్కువగా ఉంది అంతేకాకుండా 20 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా రాజకీయాలలోకి ప్రవేశించడం శుభ పరిణామం మండల యువత కన్వీనర్ గా ఉదయగిరి నియోజకవర్గ కమిటీ సభ్యునిగా వైసీపీలో పదవులు నిర్వహించిన అనుభవం ఉన్న వ్యక్తిగా ఆయన తనదైన శైలిలో రాజకీయాన్ని నిర్వహించగల శక్తి కలిగి ఉన్నాడని పలువురు చర్చించుకుంటున్నారు వైసీపీలో గాని టిడిపిలో గాని ఆయనకు ఎక్కువమంది అనుచర వర్గం ఉన్నట్లు తెలుస్తోంది అంతేకాకుండా ఐదు భాషల్లో ప్రావీణ్యత సాధించిన గొప్ప వ్యక్తి రమేష్ రెడ్డి తెలుగు తమిళం హిందీ కన్నడ ఇంగ్లీష్ భాషలో గట్టి ప్రావీణ్యాన్ని సంపాదించాడు ఇతరులను ఆకట్టుకోగల శక్తి మోటివేషన్ చేయగల నైపుణ్యం కలిగిన వ్యక్తి దైవ కార్యాల పట్ల ఎంతోమందికి సహాయం చేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు ఇలాంటి వ్యక్తి భారతీయ జనతా పార్టీలోకి రావడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహాన్ని అంతరించుకున్నట్లయింది త్వరలో రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కొత్త ఊపులు అందుకొని విజయం వైపు దూసుకుపోగలదని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు

## కాశీపురం లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం కాశీపురం గ్రామం లో గురువారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాకాడు మండల బీజేపీ అధ్యక్షులు కాలా వల్లీప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 17 సంక్షేమ ఫథకాలను మన రాష్ట్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిందన్నారు. అందులో హౌసింగ్, అంగన్వాడిలకు పౌష్టి కాహారం, రైతు లకు పీఎం కిసాన్ ఆరోగ్య శ్రీ 5 లక్షల రూపాయల కేంద్ర ప్రభుత్వం కార్డులుపంపిణీ,పొదుపులో మరణించిన వారికి రెండు లక్షల రూపాయలు బీమా పథకం విన్ని కూడా కల్పించడం జరిగిందన్నారు. అలాగే కరోనా వచ్చినప్పటినుంచి కేంద్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబ సభ్యునికి 5 కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. వై కా పా నాయకులు రవిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం అమలు చేసే షంక్షేమ పథకాల పట్ల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏ ఈ వెంకటేశ్వర్లు, వ్యసాయ శాఖధికారిణి దీప,ఉప సర్పంచ్ శ్రీనివాసులు,ఈ ఓ పి ఆర్ డి,సంకల్ప యాత్ర నిర్వాహకులు, మన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపా గూడూరు ఇన్చార్జిగా మేరుగ మురళీధర్ ఎంపికపై హర్షం.

### జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గొట్టికాటి రవీంద్రారెడ్డి.

**చిట్టమూరు మేజర్ న్యూస్** వైకాపా గూడూరు నియోజకవర్గ ఇన్చార్జిగా స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు మేరుగ మురళీధర్ ను ఎంపికైనట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో చిట్టమూరు మండల సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వివాదరహితుడుగా, సమర్ధతకు మారుపేరుగా,పార్టీ ఆవిర్భావం నుండి జగనన్నకు తోడుగా,ప్రజాక్షేత్రంలో అందరికీ అందుబాటులో ఉండి,పార్టీ పటిష్టతకు పని చేసి,పదవులు ఆశించని మురళీధర్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పడం సరైన నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు. అజాతశత్రువు, అందరివాడు మేరుగ మురళీధర్ కు ఇంచార్జ్ బాధ్యతలు కట్టబెట్టడంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కట్టుబడి పని చేస్తామని మేజర్ న్యూస్ కు తెలిపారు.





## ఈ నెల 13 వ తేదీన వాకాడు మండల సర్వసభ్య సమావేశం

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 13 వ తేదీన మండల పరిషత్ కార్యాలయం లో జరుగుతుందని ఎంపీడీఓ తోట గోపినాధ్ తెలిపారు. ఈ సమావేశానికి మండల కో అప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

# సాలెమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం.





**కావలి మేజర్ న్యూస్:** కావలిపట్టణం వెంగళరావు నగర్ వాస్తవ్యులు ఎస్. సాలెమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన కుమారుడు సహకారంతో స్థానిక 17వ వార్డు గిరిజన కాలనీలో నివసిస్తున్న 150 మంది నిరుపేద గిరిజనులకు దుప్పట్లు, స్వీట్స్, బిర్యానీ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు గని భాష మాట్లాడుతూ గుంటూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేయుచున్న ఎస్. విజయ్ చంద్ర నాకు చిరకాల మిత్రుడని వారి సహకారంతోనే ఈ గిరిజనులకు వారి తల్లి జ్ఞాపకార్థంగా ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. అనంతరం విజయ్ చంద్ర మాట్లాడుతూ, పిల్లలకు పిల్లలను పనులకు పంపకుండా మంచి చదువులు చదివించి ఉన్నత శిఖరాలు కు చేరుకునే విధంగా వారికి ఉజ్వల భవిష్యత్తుని అందించాలని వారి తల్లిదండ్రులకు హితవు పలికారు. ప్రభుత్వాలు గిరిజనులకు ఉచితంగానే చదువులు అందిస్తున్నాయని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని నేను నిరుపేద కుటుంబం నుండి కష్టపడి చదివి ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు ఘనిభాష ఉపాధ్యక్షులు విజయ్ దేవరకొండ సలహాదారులు చేవూరి ప్రభయ్య హజరత్, ఎం మాలకొండ రెడ్డి కారుణ్య కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ శివన్నారాయణ, నలంద ఉపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా, విజయ్ చంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వేమిరెడ్డి జన్మదిన వేడుకలు





### - పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

### - పట్టాభిరామిరెడ్డి ఇంట కార్యకర్తల సందడి

**నెల్లూరు, మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నగరంలో ఘనంగా జరిగాయి. పార్టీ కార్యకర్తల నడుమ ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయనను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నెల్లూరు పెద్ద ఆసుపత్రి, గీతామాయి ఆశ్రమంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వేమిరెడ్డి కుమారులు డాక్టర్ ప్రీతం రెడ్డి, డాక్టర్ సిద్ధార్థ రెడ్డి లు పాల్గొన్నారు. గీతామాయి వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు తమ్మినేని పాండు మాట్లాడుతూ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సేవలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. వేమిరెడ్డికి జిల్లా నలుమూలల నుండి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీద రవిచంద్ర కు చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు

**నెల్లూరు ,మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పుట్టినరోజు గురువారం నగరంలో ఘనంగా నిర్వహించారు. గురువారం హైదరాబాదులోని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో రవిచంద్ర జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చంద్రబాబు కేక్ కట్ చేసి రవిచంద్రకు తినిపించారు. అనంతరం బీద కు ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# పారిశుధ్ధ్య కార్మికురాలిపై దాడి పరామర్శించిన యూనియన్ నాయకులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి రెండవ డివిజన్ పుల్లారెడ్డి నగర్ లో మున్సిపల్ పారిశుధ్ధ్య కార్మికురాలిగా డైలీ వేజ్ లో పనిచేస్తున్న దావులూరి రమాదేవి గురువారం స్థానిక షాపు యజమాని దాడి చేశారు. పారిశుధ్ధ్య పనుల నిమిత్తం ఆమె గురువారం ఉదయం పుల్లారెడ్డి నగర్ లో విధులు నిర్వహిస్తూ ఉండగా, స్థానిక కిరాణా దుకాణం వ్యక్తులు దాడి చేశారు. సమ్మె అనంతరం ఈరోజు విధుల్లోకి వెళ్లిన ఆమె ఆ షాప్ కు బాకీ 60 రూపాయలు ఉన్నదని దాడి చేశారు. కావలి ఏరియా వైద్యశాల లో చికిత్స పొందుతున్న ఆమెను కార్మిక నేతలు, సీపీఐ నాయకులు పరామర్శించారు. మున్సిపల్ కార్మికులపై ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను వారు కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పార్తి నాగరాజు, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి రవి,



# ఘనంగా బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర జన్మదినం సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ కేకును కత్తిరించి వచ్చిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ, కావలి నియోజకవర్గంలో తన ఆధ్వర్యంలో బీద రవిచంద్రకి జన్మదిన వేడుకలను నిర్వహించడం, భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావడం చాలా సంతోషంగా ఉందని, కావలి నియోజకవర్గం నుండి బీద రవిచంద్ర కి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, అదేవిధంగా 2024వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని, బీద రవిచంద్ర సారథ్యంలో కావలి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అందరూ బీద రవిచంద్రకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రారెడ్డికి నివాళు అర్పించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం పాత ఊరు చెందిన వాసుపల్లి చంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి వారి గృహానికి వెళ్లి భౌతికకాయానికి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి మనోధైర్యం కలిపి కల్పించాలని ఆ భగవంతున్ని ప్రార్ధించారు.

ఆఫీస్, లేదా గోడౌన్‌కు అద్దెకు ఇవ్వబడును

ఆఫీస్, లేదా గోడౌన్ కు అద్దెకు ఇవ్వబడునుమా అడ్రస్.. ఎంజి మాల్ ప్రక్కన,- ఫోన్ నెంబర్..8106584618